ప్రజాశక్తి

గురువారం 5 జనవరి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వైసిపి తూర్పు ఇన్చార్జి దేవినేని అవినాష్; హాజరైన కార్యకర్తలు

ఐక్యంగా ముందుకెళ్లండి

- వైసిపి 'తూర్పు' కార్యకర్తలకు సిఎం జగన్ దిశానిర్దేశం
- అభ్యర్థి దేవినేని అవినాషని సంకేతాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రజలందరికీ మంచి చేసేలా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి వైసిపి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎవరికి ఏ చిన్న సమస్య ఉన్నా, అర్హత ఉండీ సంక్షేమ పథకాలు రాకపోయినా వెంటనే పరిష్కరించాలన్నారు. సిఎం జగన్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విజయవాడ తూర్పు నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అయ్యారు. 'తూర్పు' అభ్యర్థిగా దేవినేని అవినాష్ ఉంటారని సంకేతాలిచ్చారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ తెలియచేయాలని, విస్తృతంగా గడప గడపకు కార్యక్రమాలను నిర్వహించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే అవినాష్ గడప గడపకు కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తున్నారని, రానున్న కాలంలో ఇంకా ఉత్సాహంతో పనిచేసి పార్టీని గెలిపించాలని సూచించారు. అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సిఎం సూచించారు. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతిపక్ష ఎంఎల్ఎ ఉన్న తూర్పు నియోజకవర్గంలో కూడా 21 డివిజన్లకుగాను 14 డివిజన్లలో గెలిచామని గుర్తుచేశారు. ఏమైనా సమస్యలుంటే మనంలో మనం సర్దుబాటు చేసుకుందామని(మిగతా 6లో)

కోవిడ్ చికిత్సకు జిజిహెచ్ సన్నద్ధం

- అవసరమైన పరీక్షల నిర్వహణకు సిబ్బంది
- రోగుల కోసం ప్రత్యేకంగా సూపర్ స్పెషాలిటీ బ్లాక్
- అందుబాటులో దాదాపు 1170 పడకలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

కోవిడ్ కొత్త వేరియంట్ కేసులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా సంసిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలన్నీ చేపడుతున్నారు. దీనిలో భాగంగా రోగులకు చికిత్సల నిమిత్తం సుమారు 1,170 పడకలతో కొత్త సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌ను

కేటాయించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కొత్త వేరియంట్ ఒమిక్రాన్ బిఎఫ్7 కేసు ఏదీ ట్రేస్ కానప్పటికీ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తం (మిగతా 6లో)

మాట్లాడుతున్న సిఐటియు కృష్ణాజిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి

మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు ఎ.కమల

మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు ఎం.వి.సుధాకర్

మార్చిలో చలో అసెంబ్లీ

సిఐటియు రాష్ట్ర మహాసభ పిలుపు

వార్త మెయిన్ పేజీలో

నిరసన తెలుపుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు తదితరులు

చీకటి జిఒను వెంటనే ఉపసంహరించుకోవాలి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు

ప్రజాశక్తి - గన్నవరం : ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నేతలను ప్రజలతో మమేకం కాకుండా చేసే కుట్రలో భాగంగానే రాష్ట్రంలో పాదయాత్రలు, రోడ్‌షోలు, బహిరంగ సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవో నెం 1 తెచ్చిందని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు విమర్శించారు. ఈ జీవోకు వ్యతిరేకంగా బుధవారం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19ను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందన్నారు. అర్థరాత్రి జీవోలు జారీ చేయడంలో జగన్ ప్రభుత్వానిది అందెవేసిన చెయ్యి అన్నారు. గతంలో జగన్ పాదయాత్ర చేసిన సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రులు కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబు ఇటువంటి జీఒలు ఇవ్వలేదన్నారు. సజ్జల వంటి సలహాదారుల వల్లే ఇటువంటి జీవోలు వస్తున్నాయన్నారు. ప్రతిపక్షనేత నిర్వహించిన రెండు సభల్లో(మిగతా 6లో)

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేటి నుండి ఆటల పోటీలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, 5వ సిఐటియు ఆవాస్ ప్రజానాట్ మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి ఆటలు యోజన మైత్రి వార్డులు అనే నినాదంతో గ్రామస్థాయి ఆటలు పోటీలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ ఆటల పోటీలను జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ అడపా నాగ మురళి చే ప్రారంభిస్తారని ప్రజా సంఘాల నాయకులు షేక్ గౌస్ మియా, యస్ రామనాథం, షేక్ బడే మియా, ఎస్ నాగమణి తెలిపారు. ఈనెల 5 నుండి 11 వరకు క్రికెట్ పోటీలు, 11వ తేదీ షటిల్, 12వ తేదీ చెస్, వారమ్స్, 13వ తేదీ వ్యాసరచన, 14వ తేదీ కబాడ్డి,15వ తేదీ ముగ్గులు, రన్నింగ్, సైకిల్స్ స్లో, మోకులాగుట, మ్యూజికల్ చైర్స్, చిన్నపిల్లలకు రన్నింగ్ వంటి ఆటలు నిర్వహిస్తామని, విజేతలకు 15వ తేదీ రాత్రి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

ఇంటింటికీ సర్పంచ్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్, అంబాపురం గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసు కునేందుకు సర్పంచ్ గండికోట సీతయ్య ఇంటింటా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బుధవారం ప్రతి ఇంటికి వెళ్లి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత అధికారులు తో మాట్లాడి సమస్యలు, పరిష్కరించడానికి కృషిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సమస్యలు తెలుసుకోవాలని, వాటిని పరిష్కరించాలన్న లక్ష్యం తో ప్రతి ఇంటికి వెళుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి భారతీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారమే పెన్షన్‌లను పెంచారని శాసనసభ్యులు సామి నేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కొత్తగా మంజూరైన పెన్షన్లను ఉదయభాను అందజేశారు. అనంతరం రెండో వార్డ్ కౌన్సిలర్ వి. మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ పట్టణంలో 159 కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. జగ్గయ్యపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. జగ్గయ్యపేట పట్టణం నుండి చిల్లకల్లు వరకు 14 లక్షల రూపాయలతో ఫోర్ వే నిర్మాణం, జగ్గయ్యపేట చెరువు బోటు షికారి, వాకింగ్ రోడ్డు, చెరువు చుట్టూ సుందరమైన చెట్లతో పార్కుల ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్ :** పాతపాడు పంచా యతీ పరిధిలో గల కొత్త గా మంజూరైన పెన్షన్లు పాతపాడు, సీతారామాపురం, వెంకటాపురం, అప్పారావు పేటలలో సర్పంచ్ దేవగిరి సుజాత బుధవారం పంపిణి చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఒంకార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి -తిరువూరు : టిడిపి నియోజకవర్గ కన్వీనర్ శావల దేవదత్తు ఆధ్వర్యంలో తిరువూరు న గర పంచాయతీ పరిధిలోని 9వ వార్డు లో బుధవారం ఇదేం ఖర్మ రాష్ట్రా నికి కార్యమాన్ని నిర్వహించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని 50 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లారని దేవదత్తు ఆరోపించారు. అన్ని తరగతుల ప్రజలు వైసిపి పాలనను అసహ్యించుకుంటారని పేర్కొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహకార సంఘ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట
పట్టణంలోని అయ్యప్ప నగర్‌లో 17.75 లక్షల రూపాయలతో ది కృష్ణ రైతు సేవా సహకారం సంఘం భవన ఆధునీకరణ ప్రారంభోత్సవం, డివిడెంట్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకార సంఘం, వ్యవసాయం రెండు కళ్ళుగా భావిస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. అనంతరం రుణాలకు సంబంధించి ఒక కోటి మూడు లక్షల రూపాయలు రైతు నేస్తం, కర్షకమిత్ర, పంట రుణం ద్వారా రుణాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ్ శేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు పాల్గొన్నారు.

చీకటి జిఒ దుర్మార్గపు చర్య : దేవినేని ఉమా

ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : జగన్ నిరంకు శత్వ పాలనలో చీకటి జిఒ జారీ చేయడం దుర్మార్గపు చర్య అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గంలో పర్యటన చేయకూడదా అని ప్రశ్నించారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో జరిగిన మెగా మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత కళ్ళజోళ్ళ పంపిణి కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, కేశినేని శివనాద్ (చిన్ని), బుద్దా వెంకన్న లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గానికి పర్యటనకు వెళితే వాహనాన్ని, సిబ్బందిని పోలీసు స్టేషన్‌లో పెడతారా ? ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో తిరగకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గం అని అన్నారు.

మాట్లాడుతున్న దేవినేని ఉమామహేశ్వరరావు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం కొత్త నాగులూరు గ్రామం లో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8వ తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి ట్యాబ్స్ పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యను ప్రైవేటు పాఠశాలల దీటుగా అందిస్తూ, ఇంగ్లీష్ మీడియం తో పాటు, నాడు, నేడు అనే గొప్ప కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టార న్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ముదగాన నాగబాబు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రామినేని వీరాస్వామి నాయుడు, కలకొండ రామారావు ,కె ప్రసాద్,వైస్ సర్పంచ్ తాముంద్రా వీరయ్య పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కేబీఎన్ కళాశాల చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అన్నారు. కళాశాల ఆధ్వర్యంలో పెరంట్స్ మీట్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ నారాయ ణరావు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో తల్లిదండ్రులు సైతం తోడ్పాటునందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఆయా రంగాల్లో వస్తున్న మార్పులను తెలియజేసేందుకు కళాశాల విభాగాలు పలు కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాయమన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసేలా చూడాలన్నారు. ప్రధానంగా విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన తదితర అంశాల్లో నిర్దిష్టంగా వ్యవహరించేలా ఉండాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు డిగ్రీతో పాటుగా ఉద్యోగావకాశాలను సైతం అందించేందుకు తమ కళాశాల నిరంతరం కషి చేస్తుందన్నారు. తదనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు సైతం సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ కష్ణవేణి, కేపీటీ విజయభాస్కర్ పాల్గొన్నారు.

బోల్తా పడిన కారు

కారు బోల్తా : ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్ర సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. తెలంగాణ రాష్ట్రం ఆలియా నుండి విజయవాడ వెళుతున్న కారు బోల్తాపడడంతో కారులో ప్రయాణిస్తున్న మస్తాన్ వలి, వెంకటరెడ్డిలకు గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

తిరువూరులో బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

లూయిస్ బ్రెయిలీకి నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు అక్షర (సాయి) డిగ్రీ కళా శాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను అధ్యాపకులు, విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. బ్రెయిలీ చిన్నతనంలో జరిగిన ప్రమాదం వల్ల అంధుడవడం ఆయన అంధుల లిపికి చేసిన కృషిని, జీవిత చరిత్ర ను వక్తలు వివరించారు. ఈకా ర్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ధనుం జయ, ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, కళాశాల డైరెక్టర్ దనుజయ, జిల్లా విక లాంగుల సంఘ అధ్యక్షుడు తీగల ఆంజనేయు లు, రామడుగు శ్రీనివాసరావు, అధ్యా పక, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల కేంద్రంలో లూయి బ్రెయిలీ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ నేతత్వంలో ఫిజియోథెరఫి క్యాంపు నిర్వహించి ప్రభుత్వం ద్వారా వచ్చిన హియరింగ్ మిషన్ లు, వీల్ ఛైర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రఘురాం, ఐఇఆర్పి ఎస్ కె జాన్ బి, హెల్పర్ వనజ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను చేతుల మీదుగా తన స్వగృహంలో బుధవారం అందజేశారు. షేక్ పర్వీన్ కి 32,000వేల రూపాయలు, మన్నే అప్పారావు కి 20, 000వేల రూపాయలు, ప్రొద్దుటూరి శ్రీను కి 15,000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్ర ౕమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కన్నీరు నాగేశ్వరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

యూటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట
పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ బిల్డింగ్‌లో మంగళవారం రాత్రి యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా నాయకురాలు సోమోజు నాగమణి, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కష్ణయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పులి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఒక సంఘసం స్కర్తగా, ఒక ఉపాధ్యాయురాలుగా, నిమ్నవర్గాల అభ్యున్నతికి, మహిళా అభివద్ధికి ఆమె విశేషంగా కషి చేసిందని, ఆమెను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అభివద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మండలంలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులు కే సామ్రాజ్యలక్ష్మి, యు విజయలక్ష్మి, ఎన్ రమాదేవి, కే విజయలక్ష్మి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు జి పల్లవి, ఎల్వి సత్యనారాయణ, జే సుధానంద్, గౌరవాధ్యక్షులు ఎం రమణ, ప్రధాన కార్యదర్శి అల్లిక నరసింహారావు, సహాధ్యక్షులు జి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినీలను సన్మానిస్తున్న నాయకులు

ప్రతి విద్యార్థీ మధ్యాహ్న భోజనం చేసేలా చూడాలి

• డిఇఒ తాహెరా సుల్తానా

ప్రజాశక్తి ఘంటసాల : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ప్రతీ ఒక్క విద్యార్థి తినేలా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా ఉపాధ్యాయులకు సూచించారు. మండల పరిధిలోని శ్రీకాకుళం జడ్పీ హైస్కూల్‌ను ఆమె బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులు, రైతు భరోసా కేంద్రాల పురోగతిని ఆమె పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో విలీనమైన 4వ తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. వర్క్ బుక్, కాపీ రైటింగ్, యూనిఫాం తదితర విషయాల పట్ల సంతప్తిని వ్యక్తం చేశారు. ఎస్‌ఎ-1 పరీక్ష జరిగే విధానం, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఉపాధ్యాయ, పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్క విద్యార్థి తప్పనిసరిగా యూనిఫామ్, షూస్ వేసుకుని పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మెరుగైన పాఠశాల నిర్వహణకు, బోధనకు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎన్.శివ శంకరరావు, హెచ్‌ఎం ఏ.పి.భువనేశ్వరి, ఉపాధ్యాయులు పి.శివ కోటేశ్వరరావు, శ్రీకుమార్, పి.విజయ కుమార్, హరిబాబు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిఇఒ సుల్తానా

పవన్‌పై విమర్శలు తగదు : జనసేన

ప్రజాశక్తి-కోడూరు : రాజకీయ లబ్ధి కోసమే వైసిపి ప్రభుత్వ పాలకులు కాపులపై కపట ప్రేమ చూపిస్తూ పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తున్నారని కోడూరు మండల జనసేన నేతలు ఆరోపించారు. బుధవారం కోడూరు ప్రధాన సెంటర్లో గత ప్రభుత్వ హయాంలో కాపు సంక్షేమ భవనానికి రూ.50 లక్షలలు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన శిలా పథకాన్ని చూపిస్తూ కాపులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. కాపు సంక్షేమ భవనానికి మంజూరైన నిధులను రద్దుచేసి కాపులపై ప్రేమ ఉన్నట్టు కపట ప్రేమ నటిస్తూ రాజకీయ లబ్ధి కోసం కాపులను మభ్య పెడుతున్నారన్నారు. కాపుల రిజర్వేషన్ అమలు చేసి కాపు సంక్షేమ భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర మత్స్య వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్, జనసేన సీనియర్ నాయకులు ఉల్లి శేషగిరి రావు, బడే వెంకటేశ్వరరావు, మేడా పిచ్చయ్య, బండే యానాదిరావు, జరుగు నారాయణ, కాలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆందోళన

ఆందోళన చేస్తున్న రైతులు

ప్రజాశక్తి పెదపారుపూడి : ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవాలంటే ప్రభుత్వం నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తుందంటూ మండలంలోని వెంట్రప్రగడ గ్రామ రైతులు బుధవారం రైతు భరోసా కేంద్రం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నూర్పుడి చేసిన ధాన్యమును ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువస్తే సిబ్బంది నానా ఇబ్బందుల కు గురి చేస్తున్నారని, తేమ శాతం పేరుతో ధాన్యం బాగున్నా కూడా అడ్డంకులు సష్టిస్తున్నారని రైతులు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రంలో 17 శాతం వస్తే మిల్లర్ల వద్దకు వెళ్లే సరికి అది కాస్త 20 నుండి 22 శాతానికి వస్తుందని దీనివల్ల బస్తాకు 200 తగ్గిస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో సంచులు అందుబాటులో ఉండటం లేదని, లారీలు సమయానికి రాకపోవడంతో పది రోజులు ధాన్యం నూర్పు చేసిన కళ్ళల్లోనే ఉంటున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది కూడా సరైన సమాధానం చెప్పడం లేదని ఉన్నతాధికారులకు చెప్పినా కూడా తమ కోడు పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రభుత్వం వెంటనే రైతులు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రం-1 మూతబడి ఉందని, సిబ్బంది కూడా ఉండటం లేదని ఆరోపించారు.

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు భేష్

ప్రజాశక్తి ఘంటసాల : ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఎలాంటి ఆటంకాలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేసిన పోలీసుల సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా శ్రీకాకుళంలోని శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో చల్లపల్లి సీఐ బిబి.రవికుమార్, ఘంటసాల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ లను బుధవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళీకష్ణ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడకుండా ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణతో పాటు రాత్రి వేళ పోలీసులు అందించిన సేవలు అనిర్వచనీయమన్నారు. వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు, వైసీపీ యువనేత చిట్టూరి రమేష్, ఘట్టమనేని మారుతి, కొండవీటి కష్ణమూర్తి, తమ్మన తాతయ్య, తుంగల ముసలయ్య, సనకా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఘంటసాల మండలం జీలగలగండి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చల్లపల్లి వాసులకు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్(రాజా) నివాళు లర్పించారు. ప్రమాదంలో మృతిచెందిన షరీఫుద్దీన్ అలియాస్ బుజ్జి, మార్గాని శివ కోటేశ్వరరావుల భౌతికకాయాలను బుధవారం ఆయన సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. బంధు మిత్రులతో మాట్లాడి కుటుంబ పరిస్థితులు ఆడిగి తెలుసుకున్నారు.అలాగే చల్లపల్లి ఆర్యవైశ్య ప్రముఖులు బెజవాడ దానయ్య బుదవారం ఉదయం అనారోగ్యంతో మతిచెందగా ఆయన భౌతిక కాయాన్ని మండల్ వెంకట్రామ్ సందర్శించి నివాళు లర్పించారు. ఆయా కార్యక్రమాల్లో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, వార్డు సభ్యుడు బళ్ళా వాసు, టీడీపీ నేతలు రావి రాజేశ్వరరావు, వేముల హరికష్ణ, జాబీర్, కుంభా కష్ణ, అబ్దుల్ అమీద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు మించిన ఆస్తి లేదు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న స్టడీ మెటీరియల్స్ బుక్స్ ను గన్నవరం మండలం వీరపనేనివారిగుడెం గ్రామంలో జెడ్‌పిటిసి సభ్యురాలు ఎలిజాబెత్ రాణి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యకు మించిన ఆస్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరపనేనిగూడెం ఎంపీటీసీ నందిపాటి పద్మ, కొత్తగూడెం ఎంపీటీసీ చిలకపాటి దుర్గా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలోని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని రైతు సంఘ ప్రతినిధులు అన్నారు. బుధవారం ఘంటసాల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ బి.రామా నాయక్, వ్యవసాయ శాఖాధికారి కే.మురళీకష్ణతో ధాన్యం కొనుగోళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా రైతు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలోని మిషన్ ద్వారా తేమ శాతాన్ని ఎంతకు నిర్ణయించారో అంతకే కొనుగోళ్లు చేపట్టాలని, మిల్లుల వద్ద నిర్ణయించే తేమ శాతంతో రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. ఆర్.బి.కెలో20 శాతం ఉంటే రైస్ మిల్లుల వద్ద 25 శాతం ఉందని కుంటి సాకులు చెబుతూ రైతుల జేబుకు చిల్లులు పెడుతున్నారని అన్నారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాల్లో గోనె సంచులు లేవని, హమాలీలు కూడా ఉండటం లేదని రైతులు పడరాని పాట్లు పడుతున్న పట్టించుకునే దిక్కు లేదని స్పష్టం చేశారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రంలో కొనుగోలు చేపట్టాలని స్పష్టం చేశారు. ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకే తరలిస్తామని, అక్కడి నుంచి మిల్లులకు మీరే పంపించి ఆర్బికేలో నిర్ణయించిన ధర ప్రకారమే రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించకపోతే రైతు భరోసా కేంద్రాల ముందు దీక్షలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ ప్రతినిధులు తుమ్మల చౌదరిబాబు, గొర్రెపాటి వెంకట రామకష్ణ, బండి పరాత్పరరావు, వేమూరి సాయి వెంకట రమణ, అయినపూడి భాను ప్రకాష్, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), పరిసె చలపతి, తుమ్మల నందేశ్వరరావు, గాజుల నాగ శ్రీనివాసరావు, యార్లగడ్డ వీరభద్రరావు, కొల్లూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి-పెదపారుపూడి : పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై నాగకళ్యాణి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని మామిడి తోట దగ్గర ఉన్న రజకుల చెరువు వద్ద పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5220 రూపాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేసిన వ్యక్తులను గురువారం కోర్టుకు తరలిస్తామన్నారు. మండలంలో పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

జోసఫ్ తంబి మహోత్సవ నవదిన ప్రార్థనలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలం, పెద్దావుటపల్లి గ్రామంలో జనవరి 13 నుండి 15, 2023 వరకు జరుగు 'దైవసేవకుడు' బ్రదర్ జోసఫ్ తంబి78వ వర్ధంతి మహోత్సవాల సందర్భంగా బుధవారం ఆర్.సి.యం. దేవాలయ ప్రాంగణములోని బ్రదర్ జోసఫ్ తంబిగారి సమాధివద్ద, నవదిన ప్రార్ధనలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. పండుగ దినాలకు ముందుగా తొమ్మిది రోజులు ప్రార్ధనలు చేస్తారు. మొదటి రోజున, బుధవారం సాయంత్రం పెద్దావుటపల్లి సంఘపెద్దలచే జెండా ప్రదక్షిణ అనంతరం, రెవ. ఫా. పి.కె. జోసఫ్, కేసరపల్లి విచారణ కర్తలు, జోసఫ్ తంబిగారి సమాధివద్ద పతావిష్కరణ గావించి, వేడుకలను ప్రారంభించారు. ఆతరువాత ఇతర గురువులతో కలిసి దివ్యపూజా బలిని సమర్పించారు. జోసఫ్ తంబి పుణ్యక్షేత్ర రెక్టర్ రెవ. ఫా. సుధాకర్ లారెన్స్, గురువులను, విశ్వాసులందరినీ సాదరముగా ఆహ్వానించారు. దివ్యపూజలో 'దైవ ప్రేమ' అను అంశముపై రెవ. ఫా. పి.కె. జోసఫ్ బోధించారు. ఈ కార్యక్రమంలో విచారణ కర్తలు మరియన్న కొమ్ముకూరి, సహాయక గురువులు ఫా. ఆదూరి శౌరెడ్డి, ఫా. ప్రవీణ్ గోపు, ఫా. ఆరోక్యరాజు, ఫా. కిషోర్ కచ్చ, బ్ర. సురేష్ సంఘస్తులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : ఎంపిపి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలో ఉన్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్నబాబు ఆకాంక్షించారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లబ్ధిదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఎం.ఎఫ్.ఎం.ఇ పథకం ద్వారా ఏపీ సీడ్స్ క్యాపిటల్ బెనిఫిషిరిస్ రెండు మండలాల మహిళలకు అవగాహన కల్పించారు. ఎంపీపీ వెలివెల చిన్నబాబు, మండల పార్టీ కన్వీనర్ మలిశెట్టి రాజబాబు, ఎంపీడీవో జె స్వర్ణ భారతి లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మహిళలను చిన్నచిన్న యూనిట్ల ద్వారా వారి వ్యాపారంగాన్ని అభివృద్ధి పరిచి సబ్సిడీతో కూడిన రుణాల అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఒడిమే చిన్నారి బాబు, వెలుగు ఏసీ కనకారావు, ఏటీఎం డి శ్రీను, ప్రోగ్రాం ఏపిఎం రాజగోవిందం తదితరులు ఉన్నారు

నూతన పింఛన్లు అందజేత

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని దోసపాడు కల్యాణ మండపంలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఎంపిపి గోగం సురేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సీతామహాలక్ష్మి, ఈవోపిఆర్‌డి నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైయస్సార్ పెన్షన్ కానుకంలో భాగంగా లబ్ధిదారులకు బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్నబాబు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్ పార్టీ అధ్యక్షుడు మలిశెట్టి రాజబాబు, ఎంపీడీవో స్వర్ణ భారతి, వైస్ ఎంపీపీ ఒడిమి చిన్నారి బాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, ఎండి అలీమ్ రవిచంద్, చిటికెనేని మాణిక్యం పాల్గొన్నారు

రైతులకు అండగా ఉంటా

నందిగామ ఎఎంసి చైర్మన్ మస్తాన్

ప్రజాశక్తి-నందిగామ: రైతుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటానని నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్ పేర్కొన్నారు. నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గురువారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో సుబాబుల్‌కు కనీస గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని, తాను చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న వెంటనే మార్కెటింగ్ శాఖ అధికారులు, సుబాబులు పేపరు కంపెనీల ప్రతినిధులు, ట్రేడర్స్‌తో సమావేశం ఏర్పాటు రైతులకు న్యాయం చేస్తానని తెలిపారు. నందిగామ ప్రాంతంలో రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు ఏ సమస్య వచ్చినా వారికి ధైర్యం చెప్పి పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందంటానని తెలిపారు.

దీవెన ఫౌండేషన్ దాతృత్వం

ప్రజాశక్తి-వన్‌టౌన్: యనమలకుదురుకు చెందిన శ్రావణి తండ్రిని కోల్పోయి తల్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటుంది. శ్రావణి బీ ఫార్మసీ చదువుతోంది. కుటుంబ ఆర్థిక స్థోమత సరిగ్గా లేక కాలేజీ ఫీజు కష్టతరంగా మారింది. ఆమె తన పరిస్థితిని దీవెన ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లింది. దీంతో దీవెన ఫౌండేషన్ తరపున రూ.15 వేల చెక్‌ను ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా శ్రావణికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దీవెన ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, బ్రహ్మం, శరత్‌కుమార్, గోపి పాల్గొన్నారు.

రోడ్డుపైనే మురుగునీరు

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని కన్నెవీడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో డ్రైనేజీ లేకపోవడంతో ఇళ్లలో నుంచి వస్తున్న మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. గతంలో ఆర్‌అండ్‌బి అధికారులు డ్రైనేజీల నుంచి తీసిన మట్టినే అలాగే వదిలేయడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. కొంత మంది ఇంటి యాజమానులు ఇసుక, కంకర, రాళ్ల కుప్పలు రోడ్డుపైనే పోయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఆర్‌అండ్‌బి, గ్రామపంచాయతీ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ సమస్యను పరిష్కరించడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలకు బాగు చేసి మురుగునీరు సక్రమంగ పారుదలయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అనుమతుల్లేని వెంచర్లలో రాళ్లు తొలగింపు

ప్రజాశక్తి-నందిగామ: పట్టణ శివారు మునేటి వాగు ఆనుకొని ఉన్న నాలుగెకరాలో ఇటీవల కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనుమతి లేకుండా వెంచర్ ఏర్పాటు చేశారు. సామాన్య ప్రజలకి తక్కువ ధరకే ఫ్లాట్ ఇస్తున్నాం అంటూ ప్రచారం చేస్తూ వరద వస్తే మునిగిపోయే ప్రాంతంలో వెంచర్ వేసి భారీ అమ్మకాలు సాగిస్తున్న నిర్వాహకులకు మున్సిపల్ అధికారులు అడ్డుకట్ట వేశారు. సరైన అనుమతులు లేని వెంచర్ వద్దకు చేరుకొన్న టౌన్ ప్లానింగ్ అధికారి పద్మ ఆదేశాలతో అధికారులు జెసిబి మిషన్లతో రాళ్లను తొలగించారు. మరోమారు అనుమతులు లేకుండా వెంచర్ వేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు.

కొండపల్లిలో అడ్డగోలుగా బూడిద దందా

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పేరు వినగానే టక్కున గుర్తుకువచ్చేది కొండపల్లి కోట. వెనువెంటనే ఎక్కడ చూసిన కంటికి కనబడకుండా ప్రజల ప్రాణాలను హరిస్తున్న బూడిద. గత కొన్నిరోజులుగా బూడిద రవాణా చేసే యజమానుల మధ్య వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. డాక్టర్ ఎన్‌టిటిపియస్ నుండి వెలువడుతున్న బూడిదను అమ్ముకోవడానికి అక్రమార్కులు పడరాని పాట్లు పడుతున్నారు. బూడిద కోసం జరుగుతున్న వివాదాలను సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కోవలోనే పోలీసులు ట్రక్ టెర్మినల్‌లో ఒక లారీని ఒక జేసిబీని అదుపులోకి తీసుకుని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇష్టారాజ్యంగా బూడిద తవ్వేయడంతో పెద్ద అగాదాలు ఏర్పడి పశువులు, ప్రజలు ప్రమాదాల బారిన పడే అవకాశం నెలకొంది. ఇబ్రహీంపట్నంలో బూడిద డిమాండ్ పెరగడంతో అక్రమార్కులు కూడా పెరిగారు. ఉచితంగా వచ్చే ఒక ట్రక్ బూడిద సుమారు రూ.10 నుండి 15వేల వరకు ధర మార్కెటులో పలకడంతో డిమాండ్ పెరిగింది. గతంలో ఎవరికి పనికిరాని బూడిద ప్రస్తుతం ఇసుక కొరత నేపథ్యంలో ఇళ్లస్థలాల్లో మెరకలకు, ఇటుక బట్టీలకు యాష్ బ్రిక్స్ పరిశ్రమలకు, జాతీయ రహదారులు, సిసి రోడ్ల నిర్మాణాలకు కూడా ఈ బూడిదను ఉపయోగించడంతో కాసుల పంట పండిస్తుంది. ఎన్‌టిటిపియస్ ఆధీనంలో ఉన్న బూడిద చెరువులో బూడిద రవాణా విషయంలో పలుమార్లు బూడిద తమకు ఇవ్వడం లేదంటూ స్థానిక లారీ ఓనర్లు పలుమార్లు విటిపియస్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. చివరికి వారితో వాగ్వివాదాలకు దిగారు. దీంతో బూడిద చెరువును వదిలి ట్రక్ టెర్మినల్‌పై తమ చూపును మరల్చారు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి ట్రక్ టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన షాపులు కూలిపోయే రీతిలో బూడిద రవాణా చేపట్టారు. ఎప్పటి నుండో అర్ధరాత్రులు ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నా ఇప్పటికి పోలీసులు స్పందించారు. వేల టక్కుల బూడిద తవ్వేసినట్లు అనవాళ్లు కనబడుతున్నా రాత్రి మాత్రం దొరికిన ఒక లారీని జెసిబీని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. బూడిద రవాణాపై అటు ఎన్‌టిటిపియస్ అధికారులకు గానీ ఇటు సంబంధిత ప్రభుత్వ అధికారులుగానీ స్పందించక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ట్రక్ టెర్మినల్‌లో అడ్డగోలుగా తవ్విన గుంతలు

'మత్తు'కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కంచికచర్ల: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కంచికచర్ల స్పెషల్ ఎన్స్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కె.కాత్యాయని అన్నారు. మత్తు పదార్థాలు సేవించటం వల్ల కలిగే అనర్థాలపై మండల పరిధిలోని చెవిటికల్లు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రారంభం దశ నుంచే మంచి అలవాట్లు అలవరుచుకొని ఉన్నత చదువులు చదివి ఆర్థికంగా స్థిరపడేందుకు బాటలు వేసుకోవాలన్నారు. నేటి సమాజంలో మద్యం, గుట్కా ఇతర మత్తు పదర్థాలకు అలవాటుపడ్డ కుటుంబాలు బజారున పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలగలేటి మాధవి, నాయకులు వెలగలేటి బాబు, సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కాత్యాయని

కొనసాగుతున్న రిలే దీక్ష

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండల కేంద్రం మార్పుకు వ్యతిరేకంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్ష కొనసాగుతుంది. దీక్షల సోంబత్తిన నారాయణ, దామాల తిరుపతిరావు, కన్నమాల చెన్నయ్య, కనపర్తి ఉద్దండు, కనపర్తి జలకష్ణ కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని వట్టికొండ చంద్రమోహన్, రమేష్, వాసిరెడ్డి రాధాకష్ణ, ఎంపీటీసీ ప్రకాష్‌రావు సందర్శించి సంఘీభావం తెలిపారు.

'మిర్చి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి'

ప్రజాశక్తి-నందిగామ: మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్నేడి హనుమంతురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందిగామలో రైతు భరోసా కేంద్రాలను బుధవారం పరిశీలించారు. అనంతరం నందిగామ ఆర్డీవో రవీంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. మిరప రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఆదుకోవాలన్నారు. మిరప తోటలో వచ్చిన నల్లి వల్ల ఎన్ని మందులు వాడినా ప్రయోజనంలేదని, ఆర్థికంగా నష్టపోయి ఎటువంటి దిగుబడులు పొందలేని పరిస్థితిలో రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చుండూరు సుబ్బారావు, మన్నే హనుమంతరావు, చిన్న వీరయ్య, మల్నేటి నాగభూషణం, నాగేంద్ర ప్రసాద్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

శిఖర్ ప్రాంతాన్ని టూరిస్ట్ స్పాట్‌గా మార్చొద్దు

ప్రజాశక్తి-వన్‌టౌన్: జార్ఖండ్ రాష్ట్రంలోని జైన్‌ల పవిత్రస్థలం సమ్మద్ శిఖర్‌ను టూరిస్ట్ ప్రాంతంగా మార్చడానికి జరుగుతున్న ప్రయత్నాలకు నిరసనగా గురువారం జైనులు నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు జైన్ సమాజ్ పెద్దలు పన్నాలాల్ జైన్, సంజయ్ జైన్, మనోజ్ కొఠారి, ప్రవీణ్‌జైన్ రాంకా చెప్పారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శిఖర్ ప్రాంతం జైను జన్మంచిన ఎంతో పవిత్ర స్థలమని అన్నారు. ఆ ప్రాంతాన్ని టూరిస్ట్ స్పాట్‌గా మార్చితే ఆ ప్రాంతం తమ సాంప్రదాయాలకు విరుద్ధంగా మరో విధంగా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా 5వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి కలెక్టరేట్ వరకూ ప్రదర్శన నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామని, అనంతరం గవర్నర్‌ను కూడా కలిసి వినతిపత్రం ఇస్తామని చెప్పారు.

9న కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీలో నియోజకవర్గ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎంఎ హైదర్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 9 నుండి 12 వరకు కొండపల్లిలోని పాత ఆంధ్ర పబ్లిక్‌స్కూల్ గ్రౌండ్‌లో ఈ పోటీలు జరుగనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.15,116, రెండో బహుమతి రూ.10,116 అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 7 సాయంత్రం 5 గంటలలోపు తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

జనసేన 'యువశక్తి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: యువతకు భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకే యువశక్తి కార్యక్రమం పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో ఈ నెల 12 నుంచి నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకటమహేష్ తెలిపారు. శ్రీకాకుళం రణస్థలం వద్ద జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించే యువశక్తి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జాబ్‌లెస్ కేలండర్‌ను విడుదల చేసి యువత భవిష్యత్తుపై జగన్ గొడ్డలి వేటు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కష్ణా పెన్నా మహిళా కో-ఆర్డినేటర్ రావి సౌజన, డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్, ఏలూరు సాయి శరత్, మల్లెపు విజయలక్ష్మి, బొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రానికి తాళం

ప్రజాశక్తి-నందిగామ: కంచల గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి టిడిపి, రైతుల కమిటీ ఆధ్వర్యంలో తాళం వేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి మాట్లాడుతూ రైతులకు గోనె సంచులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందని తీసుకెళ్లడంలేదన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా మిల్లులకు ధాన్యం పంపిస్తే మిల్లులో మూడు, నాలుగు రోజులు కోడా దిగుమతి చేయడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

'స్ఫూర్తి'తో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: విద్యార్థులు ప్రభుత్వం అందించే స్ఫూర్తి పుస్తకాల ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని కొత్తూరు-తాడేపల్లి గ్రామ సర్పంచ్ ఉయ్యూరు గోపాలరావు కోరారు. అత్యంత విలువైన సమాచారంతో ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన మెటీరియల్‌ను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పరికల శ్రీనివాసరావు, చైర్మన్ బాష, హెచ్‌ఎం కమలాకర్ పాల్గొన్నారు.

వైసిపిది అరాచక పాలన : టిడిపి

ప్రజాశక్తి-వన్‌టౌన్: వైసీపీ ప్రభుత్వానిది అరాచకపాలన అని టిడిపి 50వ డివిజన్ అధ్యక్షులు కె.గంగాధర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం 50వ డివిజన్ పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీ, ఆంజనేయస్వామి గుడి వద్ద గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కాళ్ల ఈశ్వర్, యూనిట్ ఇంచార్జీలు యాట్ల శ్రీనివాస్, ప్రసాద్ నేతత్వంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, మైనారిటీ నాయకులు ఎమ్ ఎస్ బేగ్, క్లస్టర్ ఇంఛార్జి పల్లంటి గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాధరరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అంటేనే విధ్వంసమని, అరాచకమని విమర్శించారు. కారు డ్రైవర్‌ను చంపి, శవాన్ని ఇంటికి పంపిన ఎమ్మెల్సీ అనంత బాబు బెయిల్‌పై విడుదలైతే అతనికి ర్యాలీలు నిర్వహించారంటే ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారో ఆలోచించుకోవాలని అన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే ఉద్యోగాలు

జాతీయ సదస్సు ముగింపులో కెఆర్‌యు విసి చంద్రశేఖర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ప్రపంచవ్యాప్తంగా సాంకేతికరంగంలో నూతనంగా వచ్చిన అత్యాధునిక టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకుని నేర్చుకుంటే మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని కృష్ణా విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.బి.చంద్రశేఖర్ అన్నారు. కృష్ణా యూనివర్శిటీలో రెండు రోజులపాటు 'రీసెర్చ్ ట్రెండ్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్

విసి ఆచార్య కె.బి.చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న ప్రొఫెసర్లు

టెక్నాలజీస్- 2023' అనే అంశంపై మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు జాతీయస్థాయి సెమినార్ జరిగింది. సదస్సును కె.బి.చంద్రశేఖర్ మంగళవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. వర్శిటీలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వర్శిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్.కిరణ్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. సెంట్రల్ యూనివర్శిటీ నుండి ప్రొఫెసర్ సి.రాఘవేంద్రరావు, వరంగల్ ఎన్ఐటి క్యాంపస్ నుండి డాక్టర్ కె.వికాదంబరి, సివిఆర్ కళాశాల నుండి డాక్టర్ ఉషారాణి, మిక్ కాలేజ్ నుండి డాక్టర్ సాయికుమార్, ఎన్ఐటి ఆంధ్రప్రదేశ్ నుండి డాక్టర్ కె.హిమబిందు జడ్జిలుగా వ్యవహరించారు. జాతీయస్థాయిలో దాదాపు 40 ప్రముఖ విద్యాసంస్థల నుండి 109 మంది పాల్గొన్నారు. ఈ సెమినార్‌కి 71 పేపర్లు పంపగా దాని నుండి ప్రజెంటేషన్‌కు 40 పేపర్లను ఎంపిక చేశారు. ప్రముఖ అంతర్జాతీయ పబ్లికేషన్‌కు పంపించి వీటిని ప్రచరింపచేస్తారు. రెండోరోజు బుధవారంనాడు జరిగిన ముగింపు సభలో విసి చంద్రశేఖర్ మాట్లాడారు. బోధనా సిబ్బందికి, విద్యార్థులకు వర్శిటీలో తరచూ ప్రత్యేక శిక్షణ తరగతులు, వికాసం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి తదితర విభాగాలున్నాయన్నారు. రీసెర్చ్ విభాగంలో జాతీయ స్థాయి సెమినార్స్,వర్క్ షాప్స్ లాంటివి నిర్వహించడం వల్లనే యూనివర్శిటీకి కీర్తి ప్రతిష్టలు రెట్టింపు అవుతాయన్నారు. యూనివర్శిటీపై ఉండే విశ్వసనీయత పెరుగుతుందని చెప్పుకొచ్చారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎం.రామిరెడ్డి మాట్లాడుతూ బోధనా సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్లు కి సాంకేతిక పేపర్లు రాయటం ద్వారానే ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ఫ్యాకల్టీ డీన్ ఆచార్య వై.కె.సుందర కృష్ణ, క్యాంపస్‌లోని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం బాబు రెడ్డి,ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వై.మారుతి, కంప్యూటర్స్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలుచేయాలి

ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు

తుపాను ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు తడిసి, రంగుమారిన ధాన్యానంతా ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న హరిబాబు, కె.శివనాగేంద్రం తదితరులు

మాగంటి హరిబాబు డిమాండ్‌చేశారు. బుధవారం ఉయ్యూరు మండలంలోని పెద ఓగిరాల గ్రామంలో కౌలు రైతుల సంఘం నాయకుల బృందం పర్యటించింది. ఆయా ప్రాంతాల్లో పర్యటించి ధాన్యం నూర్పిడిలు, కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. వర్షానికి తడిచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ధాన్యం రంగు మారటం వల్ల రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనేందుకు ఆదేశాలు రాకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. గోనెసంచుల కొరత, ధాన్యం తరలించేందుకు లారీలు తగినన్ని రాక రోడ్లపై ధాన్యం బస్తాలతో రైతులు పడిగాపులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. గోనె సంచులు, లారీలు తగినన్ని సమకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కోసూరి శివనాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత : సారథి

ప్రజాశక్తి-ఉయ్యూరు, పెనమలూరు

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పెనమలూరు ఎమ్మెల్యే కేపీ సారథి అన్నారు. ఉయ్యూరు నగర పంచాయతీ, మండల పరిధి గ్రామాల్లో నూతనంగా మంజూరైన సామాజికి పెన్షన్లు నగరపంచాయతీ పరిధిలో 92, మండల పరిధి ఆకునూరు, పెదఓగిరాల, గండిగుంట, కాటూరు, బోళ్ల పాడు గ్రామాలకు చెందిన 178 మందికి

పింఛన్లు పంపిణీచేస్తున్న కె.పి.సారథి

పెన్షన్లు మంజూరు కాగా ఎమ్మెల్యే ఉయ్యూరు, గంగుంటలో పంపిణీచేశారు. గండిగుంట గ్రామంలో 167 మందికి ఇళ్ల స్థలాలు మం జరుకాగా వారికి పట్టాలు అందజేశారు. స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యు లు 60మందికి రూ. 30లక్షలు బ్యాంకు లోన్లు అందజేశారు. ఉయ్యూరులో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్లు సురేశ్బబు, అర్హతున్నీస, కమిషన ర్ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. గండిగుంటలో ఎంపీపీ చీలికల్పన, ఎంపీడీ ఓ విమాదేవి, సర్పంచ్ అనుపమ, వైసీపీ నాయకులు దాసేరవి, వల్లభనేని వెంకటేశ్వర రావు, వేణుబాబు, విజయ్కుమార్, జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ తాడిగడప పురపాలక సంఘం పోరంకిలో లబ్ధిదారులకు పింఛన్లను పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలుసు పార్థసారధి బుధవారం అందజేశారు. పురపాలక సంఘం కమిషనర్ ఎం.సూర్యప్రకాష్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఈడే చాముండేశ్వరి, మైనారిటీ నాయకులు సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సిఎస్) ఆధ్వర్యంలో మచిలీపట్నం మండలం చిన్నాపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రెడ్‌క్రాస్ జాతీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరించాయన్నారు. 40 సంవత్సరాలు దాటిన వారు క్రమం తప్పకుండా పూర్తి హెల్త్ చెకప్, పరీక్షలు చేయించు కోవాలన్నారు. విజయవాడకు చెందిన మణిపాల్ ఆసుపత్రి వైద్యులు రోగులకు గుండె, క్యాన్సర్ స్క్రీనింగ్, రక్త పరీక్షలు చేశారు. స్థానిక వైద్య నిపుణులు డాక్టర్ డి.హనుమంతయ్య చెవి, ముక్కు, గొంతు సమస్యలు, డాక్టర్ వీరేంద్రనాథ్ సాధారణ, డయాబెటిక్ సమస్యలు, డాక్టర్ పి ఎల్ ఎస్ సాహితీ స్త్రీ వైద్య సమస్యలు, డాక్టర్ ఎన్ రంగనాథ్ దంత సమస్యలు, జి.పవన్ కుమార్ కంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. సాధారణ, డయాబెటిక్ విభాగంలో 300 మంది, గుండె, క్యాన్సర్ స్క్రీనింగ్, కంటి, దంత, చెవి, ముక్కు, గొంతు వైద్య విభాగాలలో 168 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఐ కిషోర్, ఐఆర్ సిఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ బి వి ఎస్ కుమార్, ఐఆర్ సిఎస్ జిల్లా చైర్మన్ తోట బాలాజీ, వైస్ చైర్మన్ వి శేషగిరరావు, కార్యదర్శి భవిరి శంకర్నాథ్, జిల్లా ట్రేజరర్ కొండపల్లి రామ్ బాలాజీ, మొవ్వ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, ఎం.సి మెంబర్ దోనేపూడి శివరామయ్య పాల్గొన్నారు.

సమాజంలో మీడియా పాత్ర కీలకం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్‌గా మీడియాకు ఎంతో ప్రాధాన్యత ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మచిలీపట్నం జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం జిల్లాపరిషత్ సమావేశపు హాలులో

డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జర్నలిస్టులకు డైరీలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఆధునిక ప్రభుత్వాల కార్యకలాపాలు నిర్వహించే శాసన, కార్యనిర్వహణ, న్యాయ విభాగాలకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో ఫోర్త్ ఎస్టేట్గా మీడియాకు అంతే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎందుకంటే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లటంలో మీడియా పాత్ర గణనీయమైనదన్నారు. జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ వివరిస్తూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి బందరు పోర్టు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారన్నారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులు 55 శాతం పూర్తయ్యాయన్నారు. మచిలీపట్నంలో మెడికల్ కళాశాల ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది అడ్మిషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులు తమ సమస్యలు వివరించగా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, జిల్లాపరిషత్ ఇంఛార్జి సిఇఒ జి.శ్రీనివాసరావు, వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

జీవితంలో ఉన్నతస్థానానికి చేరుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల

విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో అభివద్ధిలోకి, ఉన్నతస్థానాల్లోకి రావాలని పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణ కుమారి అన్నారు. పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం, చోరగుడి, పమిడిముక్కల ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పదో తరగతి స్టడీ మెటీరియల్ (స్ఫూర్తి)ను అందజేశారు. ఈ సందర్భంగా యేనుగు వెంకటరమణకుమారి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయటానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు మాట్లాడుతూ ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీపడేలా సిఎం జగన్ విజ్ఞానాన్ని అందించే ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు యేనుగు మస్తానరావు, పమిడిముక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ నారాయణ, హనుమంతపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్టడీమెటీరియల్ పంపిణీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఖోఖో పోటీల్లో ద్వితీయస్థానం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈ నెల 2,3 తేదీల్లో గుడివాడలోని ఏఎన్ఆర్ కళాశాలలో జరిగిన ఇంటర్ కాలేజీ ఏట్ ఖోఖో పోటీల్లో అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెందిన విద్యార్థులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి తెలిపారు. బుధవారం కళాశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించే కార్యక్రమం నిర్వహించారు. కె.రవి భార్గవ, ఆర్.మహేష్, సౌత్ జోన్‌కి అర్హత సాధించినట్లు చెప్పారు. క్రీడాకారులను ప్రిన్సిపాల్‌తో పాటు ఇన్‌ఛార్జి పిడి జి.గోపాలకృష్ణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

గృహ నిర్మాణ లక్ష్యాలపై ప్రగతి అవసరం

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్ బాషా

సమీక్షలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

సమీక్షలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ జి.రంజిత్ బాషా

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : గృహ నిర్మాణాల ప్రారంభ లక్ష్యాలను నిర్ధేశించుకుని పనుల ప్రగతిని చూపాలని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్ డిల్లీరావు, పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం విజయవాడలోని కలెక్టరేట్ నుండి కలెక్టర్ డిల్లీరావు, మచిలీపట్నంలోని కలెక్టరేట్ కలెక్టర్ రంజిత్ బాషా సమీక్షించారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సామూహిక గృహ ప్రవేశాల్లో భాగంగా జిల్లాలో స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సుమారు 12 వేల గృహ నిర్మాణాల లక్ష్యాలను నిర్ధేశించుకున్నామన్నారు. ఇప్పటికే 7 వేల గృహాలకుపైగా పూర్తి చేశామన్నారు. వీటిలో తుది దశలోని రూఫ్ కాస్టింగ్, స్లాబ్ దశలో ఉన్న 5 వేల గృహాలను మార్చి 22 ఉగాది నాటికి పూర్తి చేసే లక్ష్యంతో వారంవారీగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల లబ్ధిదారులకు కేటాయించిన లే అవుట్లలో ప్రారంభించాల్సిన వెయ్యి గృహాలు, మండలాలు, మున్సిపల్ పరిధిలోని లేఅవుట్లలో ప్రారంభించాల్సిన వెయ్యి గృహాలు, మొత్తంగా వారానికి రెండు వేల గృహాల నిర్మాణాలను పూర్తి చేసేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. రూఫ్‌కాస్టింగ్ దశలోని 2,800 గృహాలు, రూఫ్ లెవల్ స్థాయిలోని రెండు వేలు గృహాలను రానున్న మూడు నెలలో పూర్తి చేయాలన్నారు. వారానికి 500 రూఫ్ లెవల్ స్థాయిలోని నిర్మాణాలను రూఫ్‌కాస్టింగ్ స్థాయిలోకి తీసుకురావాలన్నారు. ఇందుకోసం వారంవారి లక్ష్యాంగా నిర్ధేశించుకోవాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్యాలలో ప్రగతి చూపని మండల ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, హౌసింగ్ ఏఇలతో కూడిన టీమ్ సభ్యులు సంజాయిషీ ఇవ్వాల్సి వస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న అదనపు తరగతి గదులు, కాంపౌడ్ వాల్స్, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతుల నిర్మాణాలను వివిధ దశలలో చేపట్టామన్నారు. జిల్లాలో మొదటి దశలో 341 పాఠశాలలో రూ.8.11 కోట్లతో చేపట్టిన పనులు పూర్తి చేశామన్నారు. ఇదే స్ఫూర్తిని రెండో దశలోనూ కొనసాగించాలని కోరారు. రెండో దశలో 431 పాఠశాలల అభివృద్ధికి రూ.185.12 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో 96 ఉన్నత పాఠశాలలు, 69 ప్రాథమికోన్నత, 266 ప్రాథమిక పాఠశాలలో మరమ్మతులు చేపట్టడం, తాగునీరు సౌకర్యం కల్పించడం, మధ్యాహ్నం భోజనానికి ప్రత్యేక షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. పనుల ప్రగతిని అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో శ్మశాన వాటికలకు స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన జనాభా ఎక్కువ నివాసిత ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పత్రాల పంపిణీ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకా పంపిణీ చేయాల్సిన పెండింగ్ పత్రాలపై అందుబాటులో లేని లబ్ధిదారులకు సమాచారం అందించి పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. లంక భూముల లీజుకు సంబంధించి రెన్యూవల్ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్‌కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, హౌసింగ్ డిఇ రవికాంత్, డిఇవో సివి రేణుక, ఐసిడిసి పీజీ జి. ఉమాదేవి, డ్వామా పీడీ జె.సునీత, కలెక్టరేట్ భూ విభాగ సూపరిండెంట్ ఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మచిలీపట్నం నుండి కృష్ణాజిల్లా కలెక్టర్ జి.రంజిత్ బాషా మాట్లాడుతూ జగనన్న గహ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గహ నిర్మాణ పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. వర్షాలు ఆగిపోయి నెల రోజులుపైనే అయిందని, పనుల్లో చురుకుదనం ఆశించిన స్థాయిలోలేదని మండిపడ్డారు. ఉయ్యూరు, పెడన మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ పనులు మంజూరై ఏడాది దాటినా నాన్ ఒటిఎస్ పనులు పూర్తి కాలేదన్నారు. వీటిపై ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, డిఎంహెచ్ఒ డాక్టర్ గీతాబాయి, డిఇఒ తహెరా సుల్తానా, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఎస్ఇలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బొత్స సత్యనారాయణను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జమలపూర్ణమ్మ, మధు బాల

మంత్రి బొత్సను కలిసిన జమలపూర్ణమ్మ

ప్రజాశక్తి - విజయవాడ : విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణను బుధవారం కష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, చిత్తూరు చైర్‌పర్సన్ మధుబాల మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

నేడు హైకోర్టుకు దుర్గగుడి ఇఒ ?

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి కార్యనిర్వహణాధికారి (ఈఓ)గా దర్భముళ్ళ భ్రమరాంబ వచ్చిన తర్వాత ముగ్గురు తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చారు. తమ జూనియర్లను పర్మినెంట్ చేసిన దుర్గగుడి ఈఓ తీరుపై పలువురు తాత్కాలిక ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. తాము సీనియర్లమని తమను కూడా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని న్యాయస్థానానికి విన్నవించారు. దీంతో ఇఓ భ్రమరాంబకు కోర్టు నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 5వ తేదీ గురువారం ఇఓ భ్రమరాంబ స్వయంగా కోర్టులో హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించినట్లు సమాచారం. దుర్గగుడి ఈవో భ్రమరాంబ వచ్చిన తర్వాత ముగ్గురు తాత్కాలిక ఉద్యోగులను ఏ విధంగా అయితే శాశ్వత ఉద్యోగులుగా గుర్తించారో అదేవిధంగా సీనియర్ తాత్కాలిక ఉద్యోగులు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. దుర్గగుడి ఈవో వ్యవహారంపై బాధిత ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయమై ఇఓ భ్రమరాంబ న్యాయయస్థానం ముందు గురువారం ఉదయం 10.30 నిమిషాలకు హాజరవ్వాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది.

మొదటి పేజీ తరువాయి

ఐక్యంగా ముందుకెళ్లండి

అన్నారు. ఎలాంటి విభేదాలున్నా పక్కనపెట్టాలన్నారు. వచ్చే ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 88 శాతం ఇళ్లకు మంచి చేశామన్నారు. అందుకనే రాష్ట్రంలో ఎప్పుడూ జరగని రాజకీయ మార్పు జరుగుతోందన్నారు. పద్నాలుగు పదిహేను నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని, ఈ నేపథ్యంలో గడపగడపకూ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకం కావాలన్నారు. సచివాలయాల వారీగా కన్వీనర్లు, అలాగే ప్రతి 50 నుంచి 70 ఇళ్లకు గహ సారథులను పార్టీ నుంచి నియమిస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యక్రమాల్లో వారిని భాగస్వామ్యులను చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. స్కూళ్లు, చదువులు, ఆస్పత్రులు మారుతున్నాయన్నారు. ఆర్‌బికెల ద్వారా వ్యవసాయం మార్పు వస్తోందన్నారు. ఇంత మార్పు గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. వచ్చే ఉగాది నుంచి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కూడా పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులు పూర్తిస్థాయిలో ఫలితాలు ఇస్తాయన్నారు. ఎన్ని కష్టాలున్నా బటన్ నొక్కే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల ఆశీర్వాదాలు తీసుకోవాలని సూచించారు. మనకు ఓటు వేయని వారి ఇళ్లకూ వెళ్లాలని, చేసిన మంచిని వారికి వివరిస్తే ఖచ్చితంగా వారిలోనూ మార్పు వచ్చే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ చికిత్సకు జిజిహెచ్ సన్నద్ధం

అయ్యారు. కేసులు ఏవైనా వస్తే వాటిని ఎదుర్కొనేందుకు, రోగులను చేర్చుడానికి, ఆక్సిజన్ సరఫరాతోపాటు ఇతర సౌకర్యాలను అందించడానికి సన్నద్ధమవుతున్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు ఆక్సిజన్ ప్లాంట్ల పనితీరు, ఆక్సిజన్ సరఫరా, పడకల లభ్యత, ఐసియులో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఇది వరకే పరిశీలించారు. కరోనా ఫస్ట్, సెకండ్ వేవ్ సమయాల్లో ప్రభుత్వ ఆసుపత్రిని కోవిడ్ ఆసుపత్రిగా మార్చారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి చికిత్సల కోసం రోగులు ఇక్కడికే వచ్చేవారు. దీంతో పెద్ద సంఖ్యలో కరోనా రోగులకు చికిత్సలు అందించారు. వైద్యులతోపాటు ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది కోవిడ్ రోగులకు చికిత్స చేయడంలోను వారి ప్రాణాలను రక్షించడంలోను కీలక పాత్ర పోషించారు. ఒక వేళ మలి దశ కోవిడ్ కొత్త వేరియంట్ కేసులు బయటపడితే రోగులకు చికిత్స చేయడంలో కొత్త ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కీలక పాత్ర పోషించనుంది. మరో వైపు ఇప్పటివరకు చేపట్టిన అన్ని కోవిడ్ పరీక్షలలో ప్రతికూల ఫలితాలు కనిపిస్తున్నాయి. కొత్త వేరియంట్ బిఎఫ్7 కేసుల కోసం జన్యు పరీక్ష నిర్వహించడానికి ఆసుపత్రిని సన్నద్ధం చేస్తున్నారు. అందుకు సంబంధించిన పరికరాలు సమకూర్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇదిలా ఉంటే కోవిడ్ క్యాజువాలిటీ వార్డులో 125 పడకలు, 90 పడకలను ఐసీయూలో ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జిజిహెచ్‌లో దాదాపు 350 వెంటిలేటర్లు, 30 కంటిన్యూయస్ ఎయిర్ ప్రెజర్ ఎయిర్‌వే పాత్ (సిపిపిఎపి)లు అందుబాటులో ఉంచారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి తొలుత రక్తపోటు, చక్కెర స్థాయిని పరీక్షించడానికి సిబ్బంది వైద్యులు సిద్ధంగా ఉంటారు. ఆర్‌టిపిసిఆర్, డిజిటల్ ఎక్స్ రే, హెచ్‌ఆర్‌సిటి స్కాన్‌తో స్థిరమైన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి రోగికి వార్డును కేటాయించి చికిత్సలను అందించనున్నారు.

చీకటి జిఒను ఉపసంహరించుకోవాలి

తొక్కిసలాట జరిగి కొందరు చనిపోవడం దురదష్టకరమని, దీన్ని సాకుగా చూపి చీకటి జీవోను తేవడం దుర్మార్గమని అన్నారు. చంద్రబాబు సభల్లో తొక్కిసలాట జరగడంపై విచారణ చేపట్టితగిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్లో ప్రతిపక్ష పార్టీలు, ప్రజాస్వామ్య వాదులు పాదయాత్రలు, బహిరంగ సభలు నిర్వహించకుండా అడ్డుకునే కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మండల నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, బడుగు మరియదాసు, కైలే ఏసుదాసు, బెజవాడ తాతబ్బాయి, మల్లంపల్లి జయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండా వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంధ బాలుడికి కేక్ తినిపిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

లూయిస్ బ్రెయిలీ చిరస్మరణీయుడు : డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : అంధులలో వెలుగులు నింపి ఆరాధ్య దైవంగా నేటికి కొనియాడ బడుతున్న లూయిస్ బ్రెయిలీ చిరస్మరణీయులని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. సర్ లూయిస్‌బ్రెయిలీ 214 జయంతి వేడుకలను బుధవారం నగరంలోని కలెక్టరేట్ పింగళివెంకయ్య స్పందన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై లూయిస్‌బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ అంధులకు సదరం సర్టిఫికెట్లు, వేగంగా ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. డిస్టిక్ట్ బ్లెయిండ్ సోసైటీ ద్వారా దాతలు ఇచ్చిన కళ్లతో కంటి చూపు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ విగ్రహాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయమేరీ అంధుల పాఠశాల విద్యార్థిని వర్షిత బ్రెయిలీ లిపిని చదివి, వినిపించి అందరినీ ఆకట్టుకుంది. ఆంధులకు ఉపకరించే ల్యాప్‌టాప్‌లను కలెక్టర్ పంపిణీ చేసి కేకు కట్ చేశారు. ఈకార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రామ్‌కుమార్, జిల్లా ఆంధ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్రబాబు, ఇండియన్ బ్లెయిండ్ క్రికెట్ కెప్టెన్ అజయకుమార్‌రెడ్డి, న్యూ లైఫ్ వెల్ఫేర్ అసోసియేష్ అధ్యక్షులు స్వామి, ప్రముఖ మానసిక వైద్యులు జి శంకర్‌రావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : సింహాద్రి

వృద్ధులకు పింఛన్లు పంపిణీచేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రశంసించారు. మండలంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పింఛన్ ఇవ్వాలంటే ఎవరైనా చనిపోతేనో వారి స్థానంలో అది కూడా జన్మభూమి కమిటీలు ఆమోదం తెలిపితేనే ఇచ్చే వారని గుర్తుచేశారు. నేడు అర్హులైన ప్రతి ఒక్క వ్యక్తికి ప్రతినెలా కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా 39 లక్షల మందికి పింఛన్లు అందజేస్తే సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు 64.06 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. మండలంలో కొత్తగా 155 మందికి పెన్షన్లు మంజూరు కాగా వివిధ కారణాలతో తొలగించినవి 74 ఉన్నాయి. ఇంచార్జ్ ఎంపీడీవో శైలజ కుమారి సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవీ, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ, పులిగడ్డ సర్పంచులు గోరుముచ్చు ఉమా, దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీలు పులిగడ్డ పిచేశ్వరరావు, దిడ్ల కిరణ్, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఎంపిటిసిలు గోళ్ల కృష్ణకుమారి, తోట గణేష్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. అవనిగడ్డలోని వీవర్స్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంబుధవారం జరిగింది. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు సామర్ల రాముడు, ఉపసర్పంచ్ గాజుల జై గోపాల్, పార్టీ నాయకులు సింహాద్రి రామనాథం, గార్లపాటి గోపి, మేడికొండ సంతోష్‌రావు, పరుచూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు, కౌలురైతు సంఘం నాయకులు

ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం గుండిపాలెం గ్రామ పరిసర ప్రాంతాల్లో రైతుకూలీ, కౌలురైతు సంఘం నాయకులు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలతో రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు, కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బందరు రూరల్ మండలం ప్రాంతంలో రోడ్లమీద ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఒకపక్క మబ్బులు పట్టి, వర్షపు జల్లులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం గోనెసంచులు సరఫరా చేయకుండా, ధాన్యాన్ని మిల్లులకు పంపించకుండా చోద్యం చూస్తోందన్నారు. వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ధాన్యం మిల్లులకు తరలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, పంచకర్ల రంగారావు, నాయకులు శీలం నారాయణరావు, వాకా రామచంద్రరావు, ఎం జయరావు, సిహెచ్ శ్రీహరి ,ఎం సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడాలి : గూడపాటి

గుడివాడ : విలేకర్ల సమస్యలపై ప్రతి నిత్యం పోరాటం చేయాలని గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గూడపాటి రాజు అన్నారు. బుధవారం స్థానిక జండు సమీపంలోని గుడివాడ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో పెదపారుపూడి మండల అధ్యక్షునిగా నత్తా భూషణ్‌కుమార్‌ను మండల విలేకర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పాత శ్యామ్‌తో కలసి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గూడపాటి రాజు మాట్లాడుతూ పెదపారుపూడి విలేకర్లు ఏకగ్రీవంగా భూషణ్‌కుమార్‌ను ఎన్నుకోవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. పాత్రికేయులందరూ ఒకే మాటపై నిలబడి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పాత్రికేయులు కృష్ణారావు, రామకృష్ణ, సాంబశివరావు, పి.రామకృష్ణ, కాంతారావు, గూడపాటి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నత్తా భూషణ్‌కుమార్‌ను అభినందిస్తున్న జర్నలిస్టులు

రాజ్యాంగానికి జగన్ పాతర : టిడిపి

అవనిగడ్డ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాతర వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా అవనిగడ్డలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, కైతేపల్లి బాబూరావు, నులుకుర్తి రాము, పైడిమాల శేఖర్, గుంటూరు పుష్పమణిరాజు, కొల్లూరి చంద్రమోహన్, పందెల రాజారావు, రంగారావు, గుంటూరు జాన్, కొల్లూరి శేఖర్, నులుకుర్తి నాని, బందెల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** చంద్రబాబునాయుడుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే సిఎం జగన్ నిషేధ ఆజ్ఞలు పెట్టారని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార రాజా విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకున్నందుకు నిరసనగా టిడిపి నాయకులు నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజులపాటి శ్రీనివాసరావు, మోటూరు వెంకట సుబ్బయ్య, పరుచూరి శ్రీనివాసరావు, జక్కా శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, వెంకటరమణ, లక్ష్మీ, లక్ష్మీ దుర్గ భవాని, సీతామహాలక్ష్మి, లింగమనేని రామారావు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ** స్థానిక కోతిబోమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ మాట్లాడారు. టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, షేక్ జానీషరీఫ్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, దాసి శ్యామ్, నాగరాజు, కంచర్ల సుధాకార్, షేక్ సర్కార్, అర్నేపల్లి పాండు, ఏడుకొండలు, ముళ్ళపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు. తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), టిడిపి ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఖండించారు.

గుడివాడలో

కృష్ణాపురంలో మాట్లాడుతున్న వర్ల కుమార్‌రాజా

వంశీ ఆర్థిక సాయం

గన్నవరం : నిరుపేద కుటుంబాల్లో విద్యా కుసుమాలు వెల్లి తెలియడం ద్వారానే సామాజిక మార్పు సంకల్పిస్తుందని నమ్మిన వ్యక్తి ఎమ్మెల్యే డాక్టర్ వంశీ అని ఎంపీపీ అనగాని రవి అన్నారు. గన్నవరం ఇస్లాంపేటకు చెందిన మెడికల్ విద్యార్థిని భాను సోఫియా చదువుకు ఎమ్మెల్యే వంశీ సహాయంగా అందించిన రూ.50 వేలును బుధవారంనాడు వైసిపి కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు ఆమెకు అందజేశారు. గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు ఎ.ఎలిజిబెత్‌రాణి మాట్లాడుతూ భాను సోఫియా అమలాపురం కిమ్స్‌లో డెంటల్ సీటు పొందినందున ఎమ్మెల్యే స్పందించి ఈ సాయాన్ని ప్రకటించారన్నారు. జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎస్ కె ఎం ఎం ఏ కలాం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్నాల ఆంజనేయులు, ఎం వి ఆర్ పాల్గొన్నారు.

ఐద్వా కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ

ఐద్వా కేలండర్‌ను గుడివాడలోని కార్యాలయంలో బుధవారం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు జి ఎన్ ఎస్ కుమారి, కార్యదర్శి పి.రజిని, ఉపాధ్యక్షురాలు బి.అరుణ, కోశాధికారి వీరమ్మ, షౌకతున్నీసా తదితరులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, సంబంధిత అధికారులు నిర్దేశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై సమీక్ష నిర్వహించారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాల పురోగతిని పరిశీలించడానికి ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సమీర్ శర్మ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సుస్థిర అభివద్ధి లక్ష్యాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుస్థిరాభివద్ధి లక్ష్యాల సాధనలో ముఖ్యమైన 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు వివిధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశం జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితసింగ్, డిఎంఅండ్ హెచ్ జి.గీతాబాయి, ఐసిడిఎస్ పీడీ ఎస్.సువర్ణ, సీపీఓ వై.శ్రీలత, డీఇఓ తాహేరాసుల్తానా, డీపీఓ నాగేశ్వరనాయక్, సోషల్ వెల్ఫేర్ డీడీ కె.సరస్వతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి దూర్జేటి తదితరులు పాల్గొన్నారు.

డివైఇఒ పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఒకేషనల్ కోర్స్ విద్యార్థులు ఓజేటి పోగ్రాంలో భాగంగా (ఆన్ ది జాబ్ ట్రైనింగ్) నాలుగు కేంద్రాలను డివైఈవో బిఎస్ఆర్ వి ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ విద్యార్థులు అవనిగడ్డలోని ఎస్‌టిఓ, ఎంపీడీవో, ఎంఆర్ఓ, హౌసింగ్ కార్యాలయాల్లో శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణ కేంద్రాలను డివైఈవో సందర్శించి వివరాలని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ లెక్చరర్లు మచిలీపట్నానికి చెందిన ఎల్.హరిబాబు, మొవ్వకు చెందిన ఆనంద్‌లతో మాట్లాడి శిక్షణ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ కళాశాల ఒకేషనల్ లెక్చరర్లు ఎస్.దిలీప్ కుమార్, ఎ.శ్రీనివాసరావు, డి.కృష్ణారావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

బంటుమిల్లి : బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో జానకిరామపురంలో యానాది కులానికి చెందిన శెట్టి బాలరాజు ఇటీవల గుండెపోటుతో మరణించాడు. వైఎస్ఆర్ బీమా పథకం కింద జోగి రమేష్ ఆదేశాల మేరకు చనిపోయిన వ్యక్తికీ మట్టి ఖర్చులు కింద తక్షణ సహాయంగా రూ.10 వేలు అందజేశారు. మిగిలిన రూ.90 వేలు మూడు నెలల్లో ఎకౌంట్లో వేస్తామని బంటుమిల్లి ఎంపీపీ వెలివిల చిన్నబాబు వెల్లడించారు. నాగేశ్వరావుపేట ఇంచార్జ్ యనుముల కొండ, నాగేశ్వర పేట కన్వీనర్ యనుముల వరలక్ష్మి, జానకిరామపురం కన్వీనర్ లక్క ప్రగడ మారుతి, లక్ష్మినారంపురం కన్వీనర్ పోలగాని వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ శేఖర్, వాలంటీర్ రేవతి, వార్డ్ మెంబర్ ముత్యాల భ్రమరాంబ, వార్డు మెంబర్ బొమ్మా తదితరులు పాల్గొన్నారు.

58వ రోజుకు విమానాశ్రయ నిర్వాసితుల దీక్షలు

ప్రజాశక్తి-గన్నవరం

విమానాశ్రయ విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాశితులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ దావాజీగూడెంలో నిర్వాశితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 58వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే అక్కడ ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసిన స్థలాలకు ఆమోదం తెలిపి డాక్యుమెంట్లు అందజేయాలని కోరారు. అద్దె బకాయలు చెల్లించడంతోపాటు ఇల్లు కట్టుకోవడానికి ఒక్కొక్కరికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని విన్నవించారు. ముందుగా ప్రభుత్వం చెప్పిన ఇంటికి రూ.9 లక్షలు లబ్ధిదారుల ఖాతాలో జమచేయాలని కోరారు. న్యాయం కోసం 58 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు జోజి, సుబ్బారావు, లక్ష్మీ, నిర్వాశితులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: బదిరిలు విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఏపి ఎన్‌జివో అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా బదిరిలు విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగుల సంఘం రూపొందించిన 2023 నూతన సంవత్సర కేలండర్‌ను ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ బుధవారం గాంధీనగర్‌లోని ఎన్‌జివో హోమ్‌లో ఆవిష్కరించారు. అనంతరం విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకుని వృత్తిలో రాణించాలన్నారు. బదిది ఉద్యోగులకు ఏపిఎన్‌జివో అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్‌జివో ఎన్‌టిఆర్ జిల్లా బదిరిల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వై.శ్రీనివాస్, కార్యదర్శి ఎన్.పాండురంగారావు, సహ అధ్యక్షులు బి.లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యక్షులు డి.శివకుమార్, సెక్రటరీ టి.టి. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవిఆర్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఐజీటీ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆరుగురు ఉద్యోగావకాశాలు పొందారని కళాశాల సివిల్ విభాగాధిపతి డాక్టర్ బాలకృష్ణ తెలిపారు. బుధవారం గవర్నరుపేటలోని అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం సివిల్ బ్యాచ్ విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించడంతో పాటు సదరు కంపెనీ ఏడాదికి రూ.2 లక్షలకుపైగా వేతనం అందించనుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ఏడుకొండలు, ఛైర్మన్ ముత్తవరపు శ్రీనివాసబాబు అభినందించారు. ఈ సమావేశంలో కళాశాల ఏవో రామకృష్ణ, టిఅండ్‌పి అధికారి విజయకుమార్ పాల్గొన్నారు.

ప్రణాళికతో విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి

బ్లిట్జ్ క్రీగ్-2023 ప్రారంభోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్టూడెంట్ అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో బ్లిట్జ్ క్రీగ్-2023 పేరుతో నిర్వహించిన అంతర్ కళాశాలల సాంకేతిక, సాంస్కృతిక పోటీలు బుధవారం ఎంతో ఉత్సాహంగా జరిగాయి. పోటీల ప్రారంభోత్సవానికి స్టేట్ స్ట్రీట్ హెచ్.సీ.యల్.సర్వీసెస్ విజయవాడ సెంటర్ హెడ్ బాలాజీ రామన్ పాల్గొని విద్యార్థులకు సమీప భవిష్యత్తులో ఐటి రంగంలో ఉపాధి అవకాశాలపై దిశా నిర్దేశం చేశారు. విజయవాడ టెక్ మహీంద్రా హెచ్‌ఆర్ హెడ్ వి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని లక్ష్య సాధనకు ప్రణాళికా బద్ధంగా కషి చేయాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు జీవితకాలం పాటు తమ నైపుణ్యాలను అభివద్ధి చేసుకుంటేనే వత్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేష్ మాట్లాడుతూ బ్లిట్జ్ క్రీగ్ పోటీలు 2006వ సంవత్సరం నుండి నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి సాంకేతిక పోటీల్లో పాల్గొనటం వల్ల తమలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం దొరుకుతుందన్నారు. అనంతరం పత్ర సమర్పణ, పోస్టర్ ప్రజెంటేషన్, ఈ-క్రాఫ్ట్, టెక్నికల్ క్విజ్, నిధి అన్వేషణ, స్పాట్ ఫొటోగ్రఫీ, మిస్టర్ అండ్ మిస్ బ్లిట్జ్ క్రీగ్ వంటి పోటీలు నిర్వహించారు. పిబి సిద్ధార్థ కళాశాల విద్యార్థులు ఫ్యాషన్ షోతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ముగింపు సభలో కోడ్ జ్ఞాన్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు యు.సాయిరాం, సాకేత్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల శిక్షణా ఉపాధి విభాగాధిపతి కావూరి శ్రీధర్, బ్లిట్జ్ క్రీగ్ కన్వీనర్ కోనేరు సుధీర్ పాల్గొన్నారు.

'మత్తు' నుంచి యువతను కాపాడాలి : నికోలస్

మాట్లాడుతున్న భవానీపురం ఎస్ఐ అనూష

ప్రజాశక్తి-భవానీపురం: మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను బలి చేసుకోవద్దని నవజీవన్ బాలభవన్ క్లినికల్ సైకాలజిస్టు డాక్టర్ షీలా నికోలస్ అన్నారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో మహిళా సంరక్షణ కార్యదర్శులకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోపం, ఆవేశం తగ్గించుకుంటే జీవితంలో విజయం సాధిస్తారని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాల వ్యసనంకు లోనైతే డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. నూజివీడు మండలం పొలసనాపల్లి గ్రామంలో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానసిక సమస్యలతో ఉన్న యువతకు విజయవాడ పెజ్జోనిపేటలో ఏర్పాటు చేసిన నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని'సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవానిపురం సబ్ ఇన్స్పెక్టర్ బి.అనూష, నవజీవన్ బాల భవన్ సైకాలజిస్ట్ జి.అనూష, జోనల్ కో-ఆర్డినేటర్ కె.ప్రియాంక, హెడ్ కానిస్టేబుల్ పి.వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో చిట్టినగర్ ట్రైలర్ పేటలోని సచివాలయంలో సచివాలయ సిబ్బందికి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలైన విద్యార్థులను, యువతను సామాజిక బాధ్యతతో కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎఫ్ మమతా, యండి వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. సత్యనారాయణపురంలోని మైలవరపు జమీందార్ వీధి, పాపరాజు వారి వీధి, కావూరి వారి వీధులలో రూ. 16.25 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్లను నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం 14వ ఆర్థిక సంఘం నిధులు కోటి రూపాయలతో జల్లా వారి వీధి, ఓగిరాల వారి వీధి, తిరుమలశెట్టి వారి వీధి, తాడంకి వారి వీధులలో నూతన సీసీ రోడ్ల నిర్మాణంతో

పాటు రాజేశ్వరి వీధి, తాడంకి వారి వీధి, రామమందిరం వీధులలో డ్రైనేజీ పైపుల ఏర్పాటు పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం నగర సుందరీకరణలో భాగంగా స్థానికులతో కలిసి నూతన రహదారులకు ఇరువైపులా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీఈ గురునాథం, 30వ డివిజన్ కార్పొరేటర్ జానారెడ్డి, డివిజన్ కోఆర్డినేటర్ దోనేపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విఘ్నేష్ ఫెర్టిలిటీలో అరుదైన ఐవిఎఫ్ చికిత్స

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నగరంలోని విఘ్నేష్ ఫెర్టిలిటీ ఆసుపత్రిలో అరుదైన ఐవిఎఫ్ చికిత్స ద్వారా బిడ్డలకు జన్మ ఇచ్చినట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఫెర్టిలిటీ వైద్య నిపుణులు డాక్టర్ కొడాలి వల్లి తెలిపారు. శిఖామణి సెంటర్‌లోని హాస్పటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నగరానికి చెందిన ఇద్దరు మహిళలకు గత పది సంవత్సరాల క్రితమే పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ జరిగిందన్నారు. అయితే దురదృష్టవశాత్తూ వారి పిల్లలు గత ఏడాది వివిధ కారణాల రీత్యా మరణించారన్నారు. పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ అయిన దాదాపు దశాబ్ధకాలం తరువాత వారికి ఐవిఎఫ్ ద్వారా పిల్లలు పుట్టారని తెలిపారు. ప్రస్తుతం తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. తమ హాస్పటల్‌లో ఐవిఎఫ్ చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఐద్వా జాతీయ మహాసభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 6 నుండి 9వ తేదీ వరకు కేరళలో జరిగే ఐద్వా ఆలిండియా మహాసభను జయప్రదం చేయాలని ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కుందనాల శేషమణి, గాదె ఆదిలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా ఐద్వా జెండాలను ఆవిష్కరించారు. బుధవారం పలు డివిజన్లలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించి, కేరళలో జరిగే ఐద్వా ఆలిండియా మహాసభలు విజయవంతం కావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలో మహిళల సమస్యలపై అనేక తీర్మానాలు, కర్తవ్యాలు నిర్ణయించబడతాయని తెలిపారు. 50వ డివిజన్ క్వారీ ప్రాంతంలో షాహిన్ జెండాను ఆవిష్కరించగా, సావిత్రిబాయి పూలే ఫోటోకి పూలదండ సీనియర్ నాయకురాలు వి.రమణమ్మ వేశారు. 44వ డివిజన్లో శేషమణి, విక్రమ్ లక్ష్మీ, సునంద పాల్గొన్నారు. ఊర్మిళానగర్‌లో మాధవి, 52వ డివిజన్లో వెంకటరత్నం, ఉష, 55వ డివిజన్లో విజయలక్ష్మి పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-కంచికచర్ల: స్థానిక జంగాలకాలనీలో బడి మానేసిన పిల్లల సమస్యలను ఎంఈవో ఎల్.చిట్టిబాబు, జెడ్పీహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్‌ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. బడి మానేయడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జంగాలకాలనీ నుంచి హనుమాన్ పేట, జాతీయ రహదారి దాటి అంబేద్కర్ కాలనీ వరకు హైస్కూల్‌కు వెళ్లడానికి రోడ్డు దాటడానికి ఇబ్బందిగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. జంగాల కాలనీ నుంచి హైస్కూల్ వరకు ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పిస్తే పాఠశాలకు పంపిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ రాజు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.